## Victims of Drug Abuse and Eradication of Drug Menace On 08.08.2024






### మాదకద్రవ్యాల దుర్వినియోగం... మాదకద్రవ్యాల నిర్మూలన

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 8 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన బాధితులు అనే అంశం పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు వాడే వారి జీవితాలు అనారోగ్యం పాలు అవ్వడం జరుగుతుందని, యువత వీటికి దూరంగా వుండే చుట్టూ ప్రక్కల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది శ్రీ యం.శంకరయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన వచ్చే శిక్షలు వివరించారు. విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు విద్యార్థులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్,. జి .రమేష్ ఐ క్యు. ఏ.సి.కో ఆర్డినేటర్ జి.దయానందం, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ జి.శ్రీనివాసులు, కళాశాల యన్.యస్. యస్ కో ఆర్డినేటర్ డాక్టర్.యస్.సుబ్రమణ్యం రాజు చరిత్ర లెక్చరర్ శ్రీ డి.వెంకటేశ్వర్లు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మలుపు malupu tv
శుక్రవారం 09-08-2024
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

## మాదక ద్రావ్యాల వినియోగం వలన జీవితాలు దుర్భరమౌతాయి : కళాశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి

**రైల్వే కోడూరు మలుపు అగష్టు 7 :** ఈరోజు రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన బాధితులు అనే అంశం పై విద్యార్ధులకు న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్దులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదక ద్రవ్యాలు వాడే వారి జీవితాలు అనారోగ్యం పాలు అవ్వడం



జరుగుతుందని యువత వీటికి దూరంగా వుండే చుట్టూ ప్రక్కల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది యం.శంకరయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన వచ్చే శిక్షలు వివరించారు. విద్యార్థులచే మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు విద్యార్థులచే ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. జి .రమేష్ ఐ క్యు. ఏ.సి.కో ఆర్డినేటర్ జి.దయానందం పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ జి.శ్రీనివాసులు కళాశాల యన్.యస్. యస్ కో ఆర్డినేటర్ డాక్టర్.యస్.సుబ్రమణ్యం రాజు చరిత్ర లెక్చరర్ శ్రీ డి.వెంకటేశ్వర్లు అధ్యాపకులు విద్యార్దులు పాల్గొన్నారు

పాఠశాల విద



కుమారి, జయమ్మ, సంగీత,
లకిడి విజయభాస్కర్ , బొ
,గంధం నరసయ్య లు పాల

ఎలాంటి సమ

సికింద్రాబాద్/కంటోన్మె
పరిష్కరిస్తామని సికింద్రాబ
అన్నారు.ఏడవ వార్డ్ లోని

## సాక్షి

# మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

**రైల్వేకోడూరు అర్బన్ :** విద్యార్థుల జీవితాలలో మాదకద్రవ్యాలు తీవ్ర ప్రభావాన్ని చూపించి జీవితాన్ని, భవిష్యత్‌ను నాశనం చేస్తాయని సీనియర్ న్యాయవాది శంకరయ్య గురువారం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో జరిగిన మండల లీగల్‌సెల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మాదక ద్రవ్యాల వాడకం వాటివల్ల యువత జీవితాలపై ప్రభావం అంశంపై విద్యార్థులకు అవగాహన కలిప్పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల జోలికి యువత వెళ్లకూడదన్నారు. వాటివల్ల జీవితాలు నాశనం అవ్వడమేకాక, చట్టపరంగా శిక్షలు అనుభవించాల్సి ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



**రైల్వేకోడూరు అర్బన్: మాట్లాడుతున్న శంకరయ్య**

**చట్టాలపై విద్యార్థులకు అవగాహన :** రైల్వేకోడూరు గ్రామీణ: యువత ఉత్తమ నడవడికతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది శంకరయ్య తెలిపారు. గురువారం కళాశాలలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో వివరించారు. పలు రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐక్వీ సమన్వయ కర్త దయానంద, సిబ్బంది పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు బాధ్యత వహించాలి

రైల్వేకోడూరు, ఆగస్టు 8: మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు బాధ్యత వహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం. భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రైల్వేకోడూరు మండలం కె.బుడుగుంటపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, నిర్మూలన అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది యం. శంకరయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగిస్తే విధించే శిక్షలను వివరించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రమేష్, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ జి. దయానందం,



అవగాహన కార్యక్రమం లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి

పొలిటికల్ సైన్సు అధ్యాపకులు డాక్టర్ జి. శ్రీనివాసులు, కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎస్. సుబ్రహ్మణ్యంరాజు, చరిత్ర అధ్యాపకులు డి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాలు నిర్మూలనపై అవగాహన సదస్సు

అన్నమయ్య: రైల్వేకోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మాదక ద్రవ్యాల దుర్వినియోగం, నిర్మూలనపై విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైల్వేకోడూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది  శంకరయ్య మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన వచ్చే శిక్షలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Posted on Aug 08, 2024 @ 4:40 PM